జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 3, ఏప్రిల్, 2026 11 పేజీలు

## అటవీశాఖ శిక్షణలో సత్తా చాటిన పెద్దపల్లి జిల్లా అధికారి



**పెద్దపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్ట్రైక్ ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎస్.డి. రహిమతుల్లా ఇటీవల జరిగిన అటవీశాఖ శిక్షణలో అసాధారణ ప్రతిభ చూపించి సత్తా చాటారు. ఉద్యోగ పదోన్నతి కోసం మూడు నెలల పాటు హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన 8వ బ్యాచ్ ఎఫ్ఎస్ వో(పీ ) శిక్షణలో రహిమతుల్లా నాలుగు బంగారు పతకాలు సాధించి జిల్లాకు కీర్తి తెచ్చారు. అతను ఫారెస్ట్ సర్వే, మెన్సురేషన్ డ ఇంజినీరింగ్, సిల్వికల్చర్, ఫారెస్ట్ రీసెర్చ్ డ అటవీ ఉత్పత్తులు, జీవనోపాధి, ప్లాంటేషన్ ఫారెస్ట్రీ డ సోషల్ ఫారెస్ట్రీ మరియు వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు.

# బెల్ట్ జోరు.. యువత చిత్తు..



- అధికారంగా ఐదు - అనధికారికంగా లెక్కేలేదు
- గ్రామాల్లో పెరుగుతున్న సామాజిక సమస్యలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

2 లో..



**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధిలోని రామగిరి మండలంలో అక్రమ బెల్ట్ షాపుల దందా రోజురోజుకూ విస్తరిస్తూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అధికారికంగా కేవలం ఐదు లైసెన్స్ పొందిన వైన్ షాపులు మాత్రమే ఉన్నప్పటికీ, వాటికంటే అనేక రెట్లు ఎక్కువగా బెల్ట్ షాపులు గ్రామాల వారీగా విస్తరించి నిర్భయంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మద్యం విక్రయాలపై నిబంధనలు అమలు చేస్తున్నట్లు చెబుతున్నా, ప్రాక్టికల్‌గా మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపులు ఎక్కడ చూసినా తెరచాపలాగా విస్తరించడంతో గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సులభంగా అందుబాటులోకి వచ్చి యువత, కూలీలు, రైతులు అధికంగా అలవాటు

- మహిళలు నైపుణ్యాలు పెంచుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- వీ-హబ్ ద్వారా మహిళలకు వ్యాపార నైపుణ్యాల శిక్షణ
- పెద్దపల్లి వీ-హబ్ నైపుణ్యాల శిక్షణా కేంద్రంలో టీఓటీ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి;** వీ-హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం పెద్దపల్లి వీ-హబ్ నైపుణ్యాల శిక్షణా కేంద్రంలో సెర్ఫ్ సంస్థకు చెందిన ఏపీఎంలు, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు, మండల సమాఖ్య అధ్యక్షులకు వీ-హబ్ కార్యక్రమాల పై నిర్వహించిన టీఓటీ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలకు కొత్త వ్యాపార నైపుణ్యాలు నేర్పించి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి పెద్దపల్లి జిల్లాలో వీ-హబ్ నైపుణ్యాల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలకు బ్యాంకుల నుండి రుణాలు పొందడం, ఉత్పత్తులకు బ్రాండింగ్, లేబులింగ్ చేయడం, మార్కెట్లో స్థిరపడడం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇక్కడ అందిస్తున్నామని అన్నారు.ఇప్పటికే చిన్న స్థాయిలో వ్యాపారం చేస్తున్న మహిళలు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునేందుకు కూడా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు.డిగ్రీ, బీటెక్ వంటి ఉన్నత చదువులు అభ్యసిస్తున్న యువతులకు ఉద్యోగ అవకాశాల కోసం అవసరమైన ఇంటర్వ్యూ నైపుణ్యాలు కూడా ఈ కేంద్రంలో అందిస్తున్నామని చెప్పారు.జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగేందుకు సెర్ఫ్ సిబ్బంది, మండల సమాఖ్య అధ్యక్షులు సమిష్టిగా కృషి చేయాలని, విహబ్ అధికారులు ఈ దిశగా ప్రత్యేకంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.మన జిల్లాలోని వీ-హబ్ సాధించే విజయాల పరిశీలించి ఇతర జిల్లాలో కూడా వీహబ్ కేంద్రం ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఇతర జిల్లాలకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా మన విహబ్ కేంద్రం విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కాళిందిని, అదనపు డిఆర్డిఓ బి. రవీందర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, వీ-హబ్ డైరెక్టర్ జైహింద్, అసోసియేట్ డైరెక్టర్ ఉష, ప్రోగ్రాం మేనేజర్లు తాజ్, అబిద్, శివ తదితరులు పాల్గొన్నారు.




## వీ-హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి..

- గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న "వీడీసీలు"
- గ్రామాభివృద్ధి కమిటీల పేరిట ఆగడాలు
- మద్యం, బెల్ట్ షాప్‌లు, ఇసుక రవాణ దందాలు
- అధికారుల నిఘా కరువు -- చర్యలు శూన్యం
- అక్రమ వసూళ్ల సాధనాలుగా వీడీసీ




**కథలాపూర్, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** గ్రామీణ పాలన వ్యవస్థను దెబ్బతీస్తూ, చట్టబద్ధంగా ఎన్నికైన సర్పంచులను పక్కనపెట్టి అనధికారికంగా ఏర్పడిన వీడీసీల (విలేజ్ డెవలప్మెంట్ కమిటీలు) ఇప్పుడు కథలాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో విష సంస్కృతిగా మారుతున్నాయి. ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా కమిటీ పేరుతో అధికారాలను స్వాధీనం చేసుకోవడం మండలంలో ఆందోళనకరంగా మారింది. ఇందుకు నిదర్శనం ఓ గ్రామంలో నిత్యం ఇసుక అక్రమ రవాణా, బెల్ట్ షాప్ నిర్వహణలకు అనుమతులు, మరో గ్రామంలో ఇసుక వేలం, ఇంకొక గ్రామంలో మార్కెట్ నిర్వహణ ఆదాయంలో వేలు పెట్టడం వంటివి ఉదాహరణ మాత్రమే. గ్రామాల్లో అధికారికంగా పనిచేసేది గ్రామ పంచాయతీ మాత్రమే. సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల ఓట్లతో ఎన్నికై అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. అయితే మండలంలోని కొన్ని గ్రామాల్లో పంచాయతీని పక్కనబెట్టి, స్వయంకృత కమిటీలు ముందుకు రావడం వివాదాస్పదంగా మారింది. మరి కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో సర్పంచ్ ప్రక్కన సమానంగా, నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలులో కూడా ఈ కమిటీలు జోక్యం చేసుకుంటూ అసలు బాధ్యతగల ప్రజాప్రతినిధులను అప్రాధాన్యంగా మార్చుతున్న పరిస్థితి నెలకొంది. ఇది కేవలం పరిపాలనా సమస్య మాత్రమే కాదు---గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ప్రమాదకర ధోరణి. గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా అక్రమ ఇసుక వేలం, మద్యం, షాప్‌లు వంటి వాటిని ప్రోత్సహిస్తూ వారి వద్ద నుండి నెలకు రూ. వేల నుండి లక్షలు రూపాయలు "వీడిసి ఫీజు" పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు

## గ్రామాల్లో విస్తరిస్తున్న..
## వీడీసీ విష సంస్కృతి

# బెల్ట్ జోరు.. యువత చిత్తు..

మొదటి పేజీ తరువాయి

**అధికారంగా ఐదు – అనధికారికంగా లెక్కేలేదు :**

రామగిరి మండలంలో అధికారికంగా ఐదు వైన్ షాపులు మాత్రమే పనిచేస్తుండగా, ప్రతి గ్రామంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. కొన్ని చోట్ల అధికారిక షాపుల నుంచే బెల్ట్ షాపులకు మద్యం సరఫరా జరుగుతోందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ, ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామాల్లో పెరుగుతున్న సామాజిక సమస్యలు :**

బెల్ట్ షాపుల పెరుగుదలతో గ్రామాల్లో గొడవలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రోజువారీ కూలీలు సంపాదించిన డబ్బు మద్యం మీదే ఖర్చు అవుతుండటంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా యువతలో మద్యం వినియోగం పెరగడం భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా? :**

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ, పోలీస్ విభాగం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పుడప్పుడు దాడులు చేసినా, ఈ బెల్ట్ దందా మాత్రం యథాతథంగానే కొనసాగుతుందని స్థానికులు చెబుతున్నారు. అక్రమ మద్యం కేసులు నమోదు అవుతున్నప్పటికీ, బెల్ట్ షాపుల మూలాలను నిర్మూలించడంలో స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని అంటున్నారు.

**బెల్ట్ షాపులను అరికట్టాలనీప్రజల డిమాండ్ :**

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రామగిరి మండలంలో పెరిగిపోతున్న బెల్ట్ షాపుల దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడాలంటే అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయడం అత్యవసరమని స్పష్టం చేస్తున్నారు.

## బహుజన వీరుడు పాపన్న

## అడిషనల్ కలెక్టర్ వేణు




**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి;**

మొగల్ చక్రవర్తులను ఎదిరించి పోరాడిన గొప్ప బహుజన వీరుడు స హర్దార్ సర్వాయి పాపన్న అని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు అన్నారు. పెద్దపల్లి జిల్లా సమీకృత భవనం లో జరిగిన సర్వాయి పాపన్న 316 వ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని ప్రశంగించారు. ముందుగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనకబడి తరగతుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కల్వశ్రీరాంపూర్ మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా గోపా మాజీ అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్, గౌడ సంఘాల నాయకులు పడాల కొమురయ్య గౌడ్, బొబ్బిలి రాజమౌళి గౌడ్, పడాల సతీష్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి కుళాయి ద్వారా కలుషిత నీరు

**చొప్పదండి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణం గణేశ్ నగర్ లో మున్సిపాలిటీ సిబ్బంది గురువారం మంచినీటి కుళాయి ద్వారా కలుషిత నీటిని సరఫరా చేశారని ఆ కాలనీవాసులు చెప్పారు. నీరు పసుపు వర్ణంలో ఉన్నాయని, ఈ నీటిని తాగితే ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వేసవికాలం మధ్యస్థ దశకు చేరుకుందని ఇప్పుడే కుళాయి నీటి పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రెండు నెలలు ఇంకా ఏ విధంగా సరఫరా చేస్తారోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నీరు తాగితే అనారోగ్యాల పాలై హాస్పిటల్లో చేరడం ఖాయమని వాపోయారు. ఇప్పటికైనా మంచినీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలని బిఆర్ఎస్ నాయకుడు కొక్కుల రామ్మోహన్ కోరారు.



# గ్రామాల్లో విస్తరిస్తున్న.. వీడీసీ విష సంస్కృతి..

మొదటి పేజీ తరువాయి

**కథలాపూర్, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):**

గ్రామీణ పాలన వ్యవస్థను దెబ్బతీస్తూ, చట్టబద్ధంగా ఎన్నికైన సర్పంచులను పక్కనపెట్టి అనధికారికంగా ఏర్పడిన వీడీసీల (విలేజ్ డెవలప్మెంట్ కమిటీలు) ఇప్పుడు కథలాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో విష సంస్కృతిగా మారుతున్నాయి. ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా కమిటీ పేరుతో అధికారాలను స్వాధీనం చేసుకోవడం మండలంలో ఆందోళనకరంగా మారింది. ఇందుకు నిదర్శనం ఓ గ్రామంలో నిత్యం ఇసుక అక్రమ రవాణా, బెల్ట్ షాప్ నిర్వహణలకు అనుమతులు, మరో గ్రామంలో ఇసుక వేలం, ఇంకొక గ్రామంలో మార్కెట్ నిర్వహణ ఆదాయంలో వేలు పెట్టడం వంటివి ఉదాహరణ మాత్రమే. గ్రామాల్లో అధికారికంగా పనిచేసేది గ్రామ పంచాయతీ మాత్రమే. సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల ఓట్లతో ఎన్నికై అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. అయితే మండలంలోని కొన్ని గ్రామాల్లో పంచాయతీని పక్కనబెట్టి, స్వయంకృత కమిటీలు ముందుకు రావడం వివాదాస్పదంగా మారింది. మరి కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో సర్పంచ్ ప్రక్కన సమానంగా, నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలులో కూడా ఈ కమిటీలు జోక్యం చేసుకుంటూ అసలు బాధ్యతగల ప్రజాప్రతినిధులను అప్రాధాన్యంగా మార్చుతున్న పరిస్థితి నెలకొంది. ఇది కేవలం పరిపాలనా సమస్య మాత్రమే కాదు---గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ప్రమాదకర ధోరణి. గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా అక్రమ ఇసుక వేలం, మద్యం, షాప్‌లు వంటి వాటిని ప్రోత్సహిస్తూ వారి వద్ద నుండి నెలకు రూ. వేల నుండి లక్షలు రూపాయలు "వీడిసి ఫీజు" పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

**కోరిన మందు.. అడిగిన విందు ఇస్తే చాలు..**

పెద్ద వాగును ఆనుకొని అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్న గ్రామాల్లో వీడీసీ పెద్దమనుషులు అంటూ చెప్పుకు తిరిగే పందికొక్కులకు "కోరిన మందు… అడిగిన విందు ఇస్తే చాలు… రాత్రులు ఇసుకను ఇష్టారాజ్యంగా తోడుకోండి" అన్నట్టుగా ఈ కమిటీలు అక్రమాలకు కవచంగా మారుతున్నాయన్న ఆరోపణలు గ్రామస్థుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. రాత్రివేళల్లో వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సంఘటనల్లో వీడీసీ సభ్యుల ప్రమేయం ఉందని స్థానికులు చెబుతున్నారు.

**అనధికారంగా వీడీసీ కమిటీ ఇసుక వేలం**

వాగును ఆనుకొని ఉన్న గ్రామాల్లో ఈ వీడీసీ కమిటీలు ఇసుకను అనధికారికంగా వేలం నిర్వహిస్తున్నారన్న ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. స్థానికుల సమాచారం ప్రకారం, కొంతమంది విడిసి వ్యక్తులకు భారీ మొత్తాలు తీసుకుని ఇసుక తవ్వకం, రవాణాకు అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ట్రాక్టర్లకు, టిప్పర్లకు వేర్వేరు రేట్లు నిర్ణయించి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**వీడీసీ కమిటీలపై తీవ్ర ఆరోపణలు**

గ్రామాల్లో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో సాగుతున్న అనధికార వ్యవస్థ ఇప్పుడు అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. "నెల నెల మామూళ్లు చెల్లిస్తే చాలు… ఇసుక అక్రమ రవాణాకు, మద్యం, బెల్ట్ షాపులకు లైన్ క్లియర్" అన్నట్టుగా పరిస్థితి మారిపోయిందని స్థానికులు మండిపడుతున్నారు. ఇదే కాకుండా గ్రామంలో నిర్వహించే కిరాణా, కూల్డ్రింక్, చిన్న చిన్న షాపులను సైతం వదలట్లేదు. వీరి వద్ద నుండి సంవత్సరానికి రూ. 5 వేల చొప్పున, బెల్ట్ షాపులకు 50 వేలు వరకు వసూళ్లు చేస్తున్నట్లు బహిరంగంగా వినిపిస్తున్న విషయం.

ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు అనధికార వీడీసీ కమిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలని చట్టబద్ధ సంస్థలే గ్రామాల్లో నిర్ణయాధికారాన్ని వినియోగించేలా స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేసి సర్పంచుల అధికారాలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. చూడాలి మరి ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందిస్తారో..!

## హనుమాన్ విజ్యోత్సవ దినం సేవకు ప్రతి రూపం హను మాంతుడు

**వేములవాడ,ఏప్రిల్,2:(ప్రజాజ్యోతి)**

శ్రీరాముని ఆదేశం మేరకు లంకకు వెళ్లిన హన్మంతుడు సీతమ్మ వారి ని చూసిన పిమ్మట రాక్షసు లు కు చిక్కిన హన్మంతుడుని రావణను రుదు ముందు ప్రవేశ పెట్టగా రావణుని ఆజ్ఞమేరకు తోకకు నిప్పు అంటించిగా ఆంజనేయు డు లంకను అల్లకల్లోలం చేసి కాల్చి బూడిద చేసిన రోజునే విజయో ఉత్సవ దినంగా జరు పుకొనుచున్నాము

భారతదేశంలో హనుమంతుడు (అంజనేయస్వామి )ఆలయము లేని గ్రామం లేదు హనుమాన్ లేనిదే రామాయణం లేదు భక్తికి క్రమశిక్షణకు యదార్థవాదానికి నిజాయితీకి సేవకు మార్గదర్శకు డు శ్రీ ఆంజనేయస్వామి స్మరిం చిన మాత్రమే సకల దోషములు తొలగి రాముని యొక్క దీవెనలు అందుతాయి రామాయణ ప్రవ చనము రామాయణ చరితము ఎక్కడ రామ నామము జపించ బడుతుందో స్మరించబడుతుందో రామకార్యము జరుగుతుందో అక్కడ ఆంజనేయస్వామి తప్పక ఉంటాడని ప్రతీతి సుందర కాండ లో రాములవారు కలిసిన తర్వాత సీతమ్మ వారి కొరకు పోయి అమ్మ వారిని కలిసి అమ్మవారికి కొరకు చేసిన సేవను భక్తితత్వతను ప్రతి మానవుడు స్త్రీల యందు అలా నడుచుకో వాలని రామాయణం చూపెడు తుంది

యతో ధర్మస్తతో హనుమ:యతో హనుమ:తతో జయ:ధర్మం ఎటువైపు ఉంటే హనుమంతుడు అక్కడఉంటాడని, హనుమంతుడు ఎటు వైపు ఉంటే జయం అటువైపు ఉంటుందని,అంటే విజయానికి పర్యాయ పదంగా హనుమను సుందర కాండలో చెప్పబడింది

చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు హను మత్ విజయోత్సవము జరుపు కోవడం ఆనవాయితని రామా యణంలోని సుందర కాండలో సీతాదర్శనం చేసుకుని అశోకవ



న విధ్వంసం లంకాదహనం చేసింది చైత్ర పౌర్ణమి నాడే అని,అందుకే ఇది హనుమత్ విజయోత్సవ దినోత్సవం అన్నారు.

హనుమంతుడు లంకలో సీతమ్మ ను చూసి,లక్షలాది రాక్ష సులను సంహరించాడని రాక్షస సంహారం తర్వాత రావణు డి కొలువులో రాముడి వైభవాన్ని చాటుతా డు మాత్రం చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు హనుమ త్ జయంతిని జరుపుకుంటారు

చైత్ర పౌర్ణమినాడు హనుమంతు డిబలం ,భక్తి,వినయం,విధేయతను చాటిచెబుతూ ఆయన సాధిం చిన రామకార్యం,లంకా దాహనా న్ని స్మరించుకుంటూ అంజనీ సుతున్ని విజయ ప్రదాత గా కీర్తిస్తూ,ఈ విజయోత్సవము నిర్వహించుకుంటారు

## స్కిల్ ఆర్బిట్ సంస్థకు జేఎన్టీయూ విద్యార్థుల ఎంపిక

**కొడిమ్యాల, ఏప్రిల్ 02,(ప్రజాజ్యోతి):**

మండలం నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రముఖ సంస్థ స్కిల్ ఆర్బిట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

ఈసీఈ విభాగానికి చెందిన మందపు విశ్వంత్, రంభ కావ్యశ్రీ, అమూల్య రాధారపు, మాలోతు సాయి బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ గా ఎంపికై ప్రతిభ చాటారు.

ప్రొబేషన్ సమయంలో నెలకు రూ. 18వేల బేసిక్‌తో పాటు పనితీరు ఆధారంగా రూ. 12వేల వరకు వేరియబుల్ పే లభించనుంది.అనంతరం ప్రతిభ ఆధారంగా వార్షికంగా రూ. 4 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు ప్యాకేజీ అందజేయనున్నట్లు సంస్థ తెలిపింది.

# గంభీరావుపేట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు

**గంభీరావుపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చాళుక్యుల కాలం నుండి సుమారు 700--సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం) కు గురువారం రోజున విశిష్ట గుర్తింపు లభించింది. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసంతో భావిస్తున్నారు.

గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది.



ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డా. చింతపట్ల వేంకటా చారి మరియు డా. టి.వి. అశోక్ కుమార్ తిరునగరి గారి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేశారు. ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకితీసుకురానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మల్లు గారి నర్సాగౌడ్, కలకుంట్ల కిషన్ రావు, అక్కపల్లి బాలయ్య, చేపూరి కిషన్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండ దేవయ్యను సన్మానిం చిన టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు మామిడి సోమయ్య



**వేములవాడ,ఏప్రిల్,2:ప్రజాజ్యోతి.వేములవాడ**
పట్టణం మున్నూ రు కాపు సత్రం లో మున్నూరు కా పు రాష్ట్ర అధ్యక్షులు బీసీ సాధికారిత రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండా దేవయ్యను మామిడి సోమయ్య రాష్ట్రఅధ్యక్షులు (టి డబ్ల్యూ జె ఎఫ్) ఘనముగా సన్మానం చేశారు వేములవాడ నియోజకవర్గం కమిటీ నియమిం చిన సందర్భం గా వేములవాడ నియోజకవర్గం ఎన్నికలు జరిపి కమిటీని నియమించిన తరువా త మున్నూరు కాపుసత్రంలో బి సి ల ఐక్యత కొరకు బీసీ లకు జరుగుచున్న అన్యాయం గురిం చి నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ బీసీ లకు మున్నూరు కాపులు కు సేవ చేయుచున్న దేవన్న కు సన్మానం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామి డి సోమయ్య అన్నారు

ఈ కార్యక్రమం లో జిల్లా అధ్య క్షులు పెరుక రవి వేములవాడ నియోజకవర్గం టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు బొప్ప బిక్షపతి ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి వేణు ఉపాధ్య క్షులు అవదూత శ్రీధర్, కవ్వల సురేందర్ జాయింట్ సెక్రటరీ చింతల శ్రీనివాస్ మోటం సంజీవ్ కోశాధికారి ఎండీ సాదిక్ పాషా కార్యవర్గ సభ్యులు బొడ్ల భారత్ బాబు కొమురవెల్లి మునిష్ నరకట్ల మధు చక్రదరి దేవందర్ రాజు గొర్రె నరేశ్ నడిగట్ల బిక్షపతి సంఘ సభ్యులు పాలుగోన్నారు

# ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల నిరసన

**చొప్పదండి, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 14 వార్డులో గురువారం ఏర్పాటు చేసిన సభలపై, మున్సిపల్ అధికారుల తీరుపై పట్టణ బిజెపి నాయకుడు శివకృష్ణ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఫోటోలు పెట్టి స్థానిక ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోటో పెట్టకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారుల తీరును ఆయన తప్పు పట్టారు. చొప్పదండి మున్సిపల్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అధిక శాతంలో నిధులు అందిస్తుందని, పట్టణ అభివృద్ధి కోసం వందల కోట్లు నిధులు అందించింది కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలు, అభివృద్ధి కోసం నిధులు చొప్పదండి మున్సిపల్ కి అవసరమైనప్పుడు కేవలం ముఖ్యమంత్రి ఫోటో పెట్టి, ఎమ్మెల్యే ఫోటో పెట్టి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి ఫోటో పెట్టకపోవడం సరికాదన్నారు. మున్సిపల్ లో బిజెపి ముగ్గురు కౌన్సిలర్ లు ఉన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఫోటో కచ్చితంగా ఉండేవిధంగా అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మున్సిపల్ అధికారులు బండి సంజయ్ హోదాకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో జరుగుతున్న కార్యక్రమాల్లో కచ్చితంగా ఫోటో పెట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# అంగన్వాడి పిల్లలకు స్కూల్ యూనిఫాంలు అందజేత



**చొప్పదండి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్వాడి పిల్లలకు సర్పంచ్ ఆనంద్ స్కూల్ యూనిఫామ్ లు అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడీలోనే చేర్పించాలని కోరారు. ఆటపాటతో కూడిన విద్య ఉంటుందని చెప్పారు. వైద్యాధికారి డాక్టర్ అరుణ, ఉప సర్పంచ్ రమణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, ఏ వో వంశీకృష్ణ, వీఆర్వో శ్రీనివాస్, హెచ్ఎంలు శ్రీనివాస్, వీరేశం, ఏఎన్ఎం లలిత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, వివోఏలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన తెలంగాణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

## తెలంగాణ పథకాలు దేశానికే రోల్ మోడల్: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఏప్రిల్,2:ప్రజాజ్యోతి**
వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని, తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే రోల్ మోడల్‌గా మారిందని కొనియాడారు. జూన్ 2 నుండి రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల జీవిత బీమా కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. గత పదేళ్లలో నిలిచిపోయిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పునరుద్ధరించామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ.. చెక్కపల్లి కంచు కుంటలోకి రెండు రోజుల్లో నీరు విడుదల చేస్తామని, అలాగే చెక్కపల్లి-వట్టేముల రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు



# టీఎన్జీవోఎస్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**వేములవాడ,ఏప్రిల్,02:ప్రజాజ్యోతి.**
టీఎన్జీవోఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ అన్న ను రాజన్న సిరిసిల్ల జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవో సంఘం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కులను సాధించడమే సంఘం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా, ఉద్యోగుల సమస్యలపై రాజీపడకుండా పోరాడతామని చెప్పారు

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శనం, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# ఎల్లారెడ్డిపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

## ఉపాధ్యక్షుడు కోల నారాయణ గౌడ్




ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో మండల గౌడ సంక్షేమ సంఘం కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మండల ఉపాధ్యక్షుడు కోల నారా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి పందిర్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బలహీనవ వర్గాల వారికి కృషికి రాజ్యాధికార పోరాటానికి నేటికీ స్ఫూర్తినియ్యమని ఈ సందర్భంగా అన్నారు .పందిళ్ళ లింగంగౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా 300 సంవత్సరాల క్రితమే బీసీ రాజ్యాధికారం నెలకొల్పాడు మహనీయునికి నీరాజనాల అర్పిద్దాం ఈ కార్యక్రమంలో ఆశాలు గౌడ్, పరశురాములు గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో ప్రజా సమస్యల పరిష్కారం,

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం,**



**శంకరపట్నం,ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లో 27గ్రామపంచాయతీలో గ్రామసభలుతెలంగాణలో గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడంప్రారంభ ్మయాయి. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామసభలు జరుగుతున్నాయి. గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించడంలో కీలకపాత్ర వహించే గ్రామసభ, గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్ మరియు ఆడిట్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటుంది గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి నుంచి అర్జీలు స్వీకరించటంతో పాటు ప్రజలతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారుల హాజరవుతారు గ్రామ సభలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష లబ్ధిదారుల వివరాలు ప్రజల అభిప్రాయాలు స్వీకరించడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలైన రైతు భరోసా రైతు బీమా ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి గృహజ్యోతి వంటి పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ సభల్లో ప్రజా సమస్యల పరిష్కారం

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**



**శంకరపట్నం,ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లో 27గ్రామపంచాయతీలో గ్రామసభలు

తెలంగాణలో గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడంప్రారం భమయ్యాయి. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామసభలు జరుగుతున్నాయి. గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించడంలో కీలకపాత్ర వహించే గ్రామసభ, గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్ మరియు ఆడిట్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటుంది గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి నుంచి అర్జీలు స్వీకరించటంతో పాటు ప్రజలతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారుల హాజరవుతారు గ్రామ సభలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష లబ్ధిదారుల వివరాలు ప్రజల అభిప్రాయాలు స్వీకరించడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలైన రైతు భరోసా రైతు బీమా ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి గృహజ్యోతి వంటి పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మోహినీకుంట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ముస్తాబాద్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి ):**

మోహినీకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి లక్ష్మీపతి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు చెక్కులను అందజేసి వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.




# సిరిసిల్ల చెస్ రద్దుకు వ్యతిరేకంగా గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం

**చెస్ విద్యుత్ సంస్థ కొనసాగించాలి**

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి, తిమ్మాపూర్ ,గుండారం ,రాజన్నపేట ,గ్రామాలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో కీలక తీర్మానాన్ని ఆమోదించబడింది. సమావేశంలో రైతులు, యువకులు, మహిళలు సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ లిమిటెడ్ విద్యుత్ ప్రజా పంపిణీ సంస్థ రద్దు చేయకూడదని గత 50 సంవత్సరాల నుంచి అన్ని గ్రామాల ప్రజలకు సేవలందిస్తున్న భారతదేశంలోని అత్యధిక గృహ కలెక్షన్లు మోటార్ పంప్ సెట్ ను కలిగిన సంస్థను రద్దు చేయకూడదని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దీని ద్వారా రైతులు మెరుగైన నాణ్యత గల సేవలను కోల్పోతామని పరస్పర సహకార సంస్థగా ఏర్పడి ప్రజలకు చేరువగా ఉందని దీన్ని విలీనం చేయకూడదని ముక్తకంఠంతో గ్రామసభల్లో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు ,ఉపసర్పంచ్లు ,పాలకవర్గ సభ్యులు వివిధ కులాల పెద్దలు, యువతులు, మహిళా సంఘాలు, నాయకులు ప్రజాప్రతితులు పాల్గొన్నారు.





ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ ఈ తీర్మానం ఆమోదించడం విశేషంగా నిలిచింది.

# సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన గ్రామసభలు

**- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం.**

**- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం.**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర ఏప్రిల్ 02:(ప్రజా జ్యోతి)**

గ్రామాల్లో ఉన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొ ంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వం గ్రామాల్లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను నిర్వహిస్తోందని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఎమ్మెల్యే సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నట్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు, మరో 3500 ఇండ్లు రానున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ముక్కిపోయిన దొడ్డు బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేముల భాస్కర్, ఎంపీడీవో రాము,ఉప సర్పంచ్ తూం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం**

**- 15వ ఆర్థిక సంఘం నిధుల సమర్థ వినియోగంపై దృష్టి**

**- గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయాల సేకరణ, అభివృద్ధికి ప్రాధాన్యం**

**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**

ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' పేరిట 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య సేవల విస్తరణ, రోడ్డు భద్రతపై అవగాహన, వ్యవసాయ అభివృద్ధి, మహిళా సంక్షేమం వంటి కీలక రంగాల్లో సమగ్ర చర్యలు చేపట్టనున్నట్టు వివరించారు. గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర కీలకమని కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి వాటిని ప్రభుత్వానికి చేరవేస్తామని చెప్పారు. గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. గ్రామసభల ద్వారా స్థానిక అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా డిసెంబర్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత కొత్త పాలకవర్గాలు ఏర్పడిన నేపథ్యంలో, గ్రామాభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన పెండింగ్ నిధులు ప్రభుత్వం విడుదల చేసినందున,



అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన పనులు, భవిష్యత్ కార్యాచరణపై గ్రామసభలో సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. మొత్తంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు అయితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, పి ఆర్ ఏఈ వరలక్ష్మి తో పాటు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి: సర్పంచ్ సంపత్

**ఇల్లందకుంట, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):**

గ్రామ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కనగర్తి గ్రామ సర్పంచ్ రామంచ సంపత్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఆయన అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.

ఈ సమావేశంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా అమలులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై విస్తృతంగా చర్చించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, గృహజ్యోతి, సన్నరకం వరి బోనస్, చేయూత, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీలు, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు తదితర పథకాలపై నివేదికలను చదివి వినిపించారు.



ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో ఉన్న పలు సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ సంపత్ హామీ ఇచ్చారు. సమస్యలపై పాలకవర్గం సానుకూలంగా స్పందించింది.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వట్టపెల్లి శరత్ చంద్ర, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి క్రాంతి కుమార్, రెవెన్యూ విభాగ జీపీఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ లైన్మెన్ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్, ఆరోగ్య విభాగం ఆశ కార్యకర్త తిరుమల, అంగన్‌వాడీ టీచర్లు సరిత, వనమాల, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ కోమలత, విద్యాశాఖ సిబ్బంది కృష్ణమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల చేరువకే ప్రభుత్వ పథకాలు

**- గ్రామసభల ద్వారా అవగాహన పెంపు**

**- బీఆర్ఎస్ పాలనలో ప్రచారం జాస్తి అభివృద్ధి నాస్తి**

**- నల్లగొండ సభలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**తిమ్మాపూర్ ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి ) :-**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పరిపూర్ణ అవగాహన కల్పించాలన్నదే గ్రామసభల ప్రధానోద్దేశమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్నామన్నారు. ఈ గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను గురించి వాస్తవాలను మాత్రమే ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ జారీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు, వాటి ద్వారా చేకూరుతున్న లబ్ధి గురించి ఆయన ప్రజలకు వివరించారు. అలాగే త్వరలో కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి తదితర పథకాల దా ్నారు. రైతుల కన్నీళ్లు తుడవడం, వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం,విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. నల్లగొండ గ్రామానికి సంబంధించి వివిధ శాఖల ద్వారా చేపట్టి అభివృద్ధి పనుల గురించి అధికారులు వివరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నల్లగొండ గ్రామ సర్పంచ్ జింక మారుతి, మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉప అధికారి డాక్టర్ రాజగోపాల్,ట్రాన్స్ కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎండీ ఖాసిం, ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, ఐసీడీఎస్ అధికారులు శ్రీలత, ఫర్వీన్, ఎంపీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గృహనిర్మాణ సంస్థ ఏఈ సాయిశ్రీజ, ఉప సర్పంచ్ రేణుక, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్,గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రాము,రమేశ్, మార్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓద్యారంలో గ్రామ సభ

**పథకాల ను ప్రజలకు వివరించిన స్పెషల్ ఆఫీసర్ డా. ఏనుగు ప్రభాకర్ రావు.**

**గంగాధర ఏప్రిల్ 02:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం ఓద్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఒ మండల విద్యాధికారి డా. ఏనుగు ప్రభాకర్ రావు హాజరయ్యారు. స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ, పాలక వర్గం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామ సభ ముఖ్య లక్ష్యం అభివృద్ధి: అడిషనల్ కలెక్టర్ అశ్విని తనజీ వకడే

**- గంగాధర మరియు మధుర నగర్ గ్రామ సభలకు హాజరైన అడిషనల్ కలెక్టర్**

**- ప్రభుత్వ పథకాలను వివరించిన అడిషనల్ కలెక్టర్**



**గంగాధర ఏప్రిల్ 02:(ప్రజా జ్యోతి)**

గంగాధర మరియు మధుర నగర్ గ్రామ సభలకు గురువారం కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్విని తనజీ వకడే హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామ సభ యొక్క ముఖ్య లక్ష్యం అభివృద్ధి అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్లు, తదితర పథకాల గురించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ఇప్పటి వరకు లబ్ధి చెందని వారు గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన మతసామరస్యం



**గంగాధర ఏప్రిల్ 02:(ప్రజా జ్యోతి)**

భక్తికి మతం అడ్డుకాదని గంగాధర మండలం వెంకటాయిపల్లి ఉపసర్పంచ్ మొహమ్మద్ ఆసిఫ్ చాటిచెప్పారు. కొండగట్టు అంజన్న దర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న స్వాములకు జాతీయ రహదారిపై ఆయన స్వయంగా పండ్లు, మజ్జిగ, చల్లని మంచి నీరు పంపిణీ చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ...భక్తికి మతం అడ్డుకాదని గంగాధర మండలం వెంకటాయిపల్లి ఉపసర్పంచ్ మొహమ్మద్ ఆసిఫ్ చాటిచెప్పారు. కొండగట్టు అంజన్న దర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న స్వాములకు జాతీయ రహదారిపై ఆయన స్వయంగా పండ్లు, మజ్జిగ, చల్లని మంచి నీరు పంపిణీ చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ...మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవిస్తూ పండుగలను కలసికట్టుగా, సుహృద్భావంతో జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో భాగమని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల దాహార్తిని తీరుస్తూ సేవాభావాన్ని చాటుకున్న ఆసిఫ్ను స్థానికులు, భక్తులు అభినందిస్తున్నారు.

# బహుజనుల ఆత్మగౌరవ పోరాట యోధుడికి ఘన నివాళి



**రామగిరి ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**

బహుజనుల ఆత్మగౌరవ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా మండలంలోని సెంటనరీ కాలనీలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. గోల్కొండ కోటను స్వాధీనం చేసుకున్న గొప్ప పోరాట యోధుడు తెలంగాణలో జన్మించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని బహుజనులందరూ రాజ్యాధికార సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, కుల బంధువులు, పుర ప్రముఖులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించండి

**తిమ్మాపూర్ రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి కమిటీ**



**తిమ్మాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం, ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకున్నటువంటి ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి సభ్యులు గురువారం నాటి జెఏసి సభ్యుల సమావేశం లో డిమాండ్ చేసారు.గత మూడేళ్లుగా ముసుగులతో ఉండటం వల్ల ప్రజాస్వామ్య వాదులకు చాలా అవమానం జరుగుతుందని అన్నారు. ఈనెల 5 న మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే ఉత్సవాలకు మండలం లోని అంబేద్కర్ వాదులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బహుజన నాయకులు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని కోరారు. విగ్రహాల ముసుగుల తొలగించే విషయం లో ఒక కార్యాచరణ రూపొందించుకుందామని జెఏసి సభ్యులు మాతంగి శంకర్,సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, కనకం రాములు పేర్కొన్నారు.ఈ సమావేశం లో సముద్రాల లక్ష్మణ్,కొయ్యడ మురళి,హరీష్,ఎల్కపల్లి లక్ష్మణ్, పొన్నాల చిరంజీవి, జె. ప్రణయ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ కొలిపాక సంపత్

**- బాధితుడికి అండగా నిలిచిన నాయకుడు**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి;**



పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ అన్న తన మాటను నిలబెట్టుకుంటూ మానవత్వాన్ని చాటుకున్నారు. వార్డుకు చెందిన వేల్పుల రాజేశం కాలు ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై, వైద్యుల సూచన మేరకు మోకాలి వరకు కాలు తొలగించే శస్త్రచికిత్స చేయించుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ కొలిపాక సంపత్ అన్న వెంటనే స్పందించి, రాజేశంకు ప్రభుత్వం నుంచి పెన్షన్ అందే వరకు ప్రతి నెల తన సొంత డబ్బులతో పెన్షన్ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తాననిహామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఈరోజు రూ.2000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పటికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తులు ఇవ్వాలని, వాటిని పరిష్కారం దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుల పెద్దలు వేల్పుల రాజేశం, భూతగడ్డ తిరుపతి,మౌటం శంకర్, మౌటం ఆశాలు, వేల్పుల కనుకయ్య గంగుల సంతోష్ వేల్పుల సంతోష్యాదగిరి నర్సయ్యలు పాల్గొన్నారు.

## వేములవాడ తిప్పాపురం గోశాలలో ఆకస్మిక తనిఖీలు

**వేములవాడ,ఏప్రిల్ 2:ప్రజాజ్యోతి**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో తిప్పాపురంలో ఉన్న గోశాలను ఆలయఈవోరమాదేవిఆకస్మికంగా తనిఖీ చేశారు.గోశాలకు వచ్చే డీసీఎం వాహనం లో లోడ్ చేసి తీసుకువచ్చిన హెరిటేజ్ బైపాస్ క్యాటిల్ ఫీడ్ బ్యాగులను పరిశీలించారు. అందులోని కొన్ని బ్యాగులను తెరిపించి, అందులో ఉన్న పశు గ్రాసాన్ని స్వయంగా చేతులతో తీసి కోడెలకు పెట్టి అవి తింటు న్నాయా లేదా, ఆహార నాణ్యత ఎలా ఉందో ప్రత్యక్షంగా పరిశీలించారు.కోడెలకు అందించే ఆహారంలో ఎలాంటి లోపాలు ఉండకూ డదని, వాటి సంరక్షణలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని అధికారు లకు, సిబ్బందికి ఈవో సూచనలు చేశారు. గోశాలలోని షెడ్లు, ఇతర సౌకర్యాలు మరియు వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించారు.అలాగే కోడెల నుంచి వచ్చే పెండను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి జరుగుతుందా లేదా అనే విషయాన్ని కూడా ఈవో తెలుసుకున్నారు.ఈ తనిఖీ సందర్భంగా పరివేక్షకులు విజయ్, జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి మరియు గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ పరిధిలో 14 వార్డు సభలు

**చొప్పదండి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చొప్పదండి మున్సిపల్ పరిధిలో గురువారం 14 వార్డు సభలు నిర్వహించారు. కమిషనర్ టీ.మనోహర్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్ల అధ్యక్షతన ఆయా కార్యక్రమాలు నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్న రకం వరికి బోనస్, చేయూత పింఛన్లు, కళ్యాణ్ లక్ష్మి ,షాదీ ముబారక్ ఇందిరా మహిళా శక్తి, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు.వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పథకాలు అల్పాహారం పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పథకాలపై వార్డు ప్రజలకు వి వ రి ం చా ర ు . కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, చిల్ల అర్చన శ్రావణ్ కుమార్, కనుమల రాజశేఖర్, ఓలుగుత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక

**వేములవాడ,ఏప్రిల్,2:ప్రజాజ్యోతి**



వేములవాడ పట్టణం 25వార్డ్ లో

99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం లో భాగంగా ఈ రోజు వేములవాడ మున్సిపా లిటీ అన్ని వార్డులలో వార్డు సభ లు నిర్వహించడం జరిగింది

25 వ వార్డు లో వివిధ ప్రభుత్వ పథకాల గురించి చర్చించడం జరిగింది అట్టి కార్యక్రమం లో పలు లబ్ధి దారులు మాట్లాడటం జరిగింది. భాదనవేని మల్లీశ్వరి, తాటికొండ మంజుల, బండారి రాధ, కోనమ్మగారి మేఘన తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిర మ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు మాలాంటి పేద ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది అని అన్నారు.

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ 25 వ వార్డు లో మొత్తం 19 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించామని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నచో వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకం అందేలా చూస్తాను అని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల లబ్ధి పథకాల జాబితా వివరాలు తెలియ చేశారు అదేవిధంగా వేములవాడ పట్టణం తో పాటు శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయ అత్యున్నతతో అభివృధి చేస్తూ వేములవాడ ను "సుందరీకరణ పట్టణంగా" తీర్చిదిద్దడంమే తన ధ్యేయం అని తెలియచేశారు.

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మెడల్ గా తీర్చిదిద్దాడమే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ధ్యేయం అని తెలియ చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగర్వాల్ మాట్లాడుతూ మహిళలు ముందుకు వచ్చి గవర్నమెంట్ ద్వారా వచ్చిన పథకాలు గురించి చెప్పడం చాలా బాగుంది. అని వారు తెలిపారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త పథకాలు 1) అల్పాహారం (ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు 2) ఇందిర కుటుంబ జీవిత బీమా పథకం (రాష్ట్రంలోని కుటుంభాలన్నిటికీ జీవిత బీమా) 3) మధ్యాహ్న భోజనం పథకం ఇంటర్మీడియట్ విద్య వరకు పొడిగింపు) 4) ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు 5) పంటల వైవిధ్యకరణ , ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం పథకాల గురించి వారు తెలిపారు.

గౌరవ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ పట్టణ ప్రజలు తప్పని సరిగా తడి పొడి వేరు చేసి స్వచ్ఛ ఆటో కి ఇవ్వాలని వారి కోరారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు , కొత్త రేషన్ కార్డులు , పెన్షన్లు పేద ప్రజలకు చేరేలా కృషి చేస్తానని మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ అభివృద్దే మా ధ్యేయం అని వారు తెలిపారు.

ఇట్టి కార్యక్రమం లో గౌరవ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే గవర్నమెంట్ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ శ్రీమతి గరిమ అగర్వాల్ డీఎస్పీ శ్రీనివాసులు రెవెన్యూ డివిషన్ ఆఫీసర్ శ్రీమతి ఆర్.వి రాధాభాయ్ వేములవాడ డీఎస్పీ మున్సి పల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ మరియు గౌరవ వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ సిబంది, మెప్మా సిబంది, 25వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సిరిసేడు గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

**ఇల్లందకుంట, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ రేణికుంట్ల శ్యామల-కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమం ప్రారంభంలో "జయ జయహే తెలంగాణ" రాష్ట్ర గీతాన్ని ఆలపించి, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామస్తులకు ప్రదర్శించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని తమ తమ శాఖల పనులు, అమలు చేస్తున్న పథకాల వివరాలను వివరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రేణికుంట్ల శ్యామల-కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ సబ్సిడీ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే తడి-పొడి చెత్త వేరు చేయడం, గ్రామ పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలనపై సూచనలు చేశారు. వేసవి నేపథ్యంలో మంచినీటి వృథాను నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

100 రోజుల పాలనలో అభివృద్ధి పనులు

సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన 100 రోజుల్లో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు శ్యామల తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో గత 25 సంవత్సరాలుగా పరిష్కారం కాని సైడ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు.

ప్రయాణికుల సౌకర్యార్థం గన్ను సంపత్ సహకారంతో బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వారసంతకు వచ్చే మహిళలను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్ వద్ద మరుగుదొడ్లను నిర్మించినట్లు పేర్కొన్నారు.

భవిష్యత్ ప్రణాళికలు

రానున్న రోజుల్లో గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేదకు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు రెడ్డి సారంగం, అమ్మగోని రమేష్, వరలక్ష్మి, కాశమల శ్రీలేఖతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి

**-- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**డా. కె. ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి;**

వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ వంటి ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ముఖ్యంగా మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయటకు వెళ్లకుండా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని తెలిపారు. ఎండలో పనిచేసేటప్పుడు చెప్పులు ధరించడం, తలను టోపీ లేదా గుడ్డతో కప్పుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో అధిక శ్రమ చేయడం, ఆల్కహాల్, టీ, కాఫీ, కూల్‌డ్రింక్స్ వంటి పానీయాలు తీసుకోవడం నివారించాలన్నారు. ఎక్కువ ప్రోటీన్ కలిగిన ఆహారం, నిల్వ ఆహారాన్ని తీసుకోకుండా జాగ్రత్తపడాలని పేర్కొన్నారు. అలాగే ఎండలో నిలిపిన వాహనాల్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలి పెట్టకూడదని హెచ్చరించారు.

పని ప్రదేశాల్లో కార్మికులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలని యజమానులకు సూచించారు. శరీరంలో నీరు తగ్గకుండా ప్రతి 20 నిమిషాలకు కొద్దికొద్దిగా నీరు తాగాలని, పనిస్థలాల్లో నీడ ఉండేలా చూడాలని తెలిపారు. ఆరుబయట పని చేసే వారు లేత రంగు దుస్తులు ధరించి, పొడవాటి స్లీవ్ షర్ట్‌లు, ప్యాంట్లు వేసుకోవడం మంచిదన్నారు.

ప్రజలు దాహం లేకపోయినా తరచుగా నీరు తాగాలని, ప్రయాణాల సమయంలో తాగునీరు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఓఆర్ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి పానీయాలు తీసుకోవాలని చెప్పారు. తర్బూజ, పుచ్చకాయ, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ వంటి నీరు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.

శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఆరుబయట పనిచేసే కార్మికులు వంటి వర్గాలు ఎండ ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్నందున వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

వడదెబ్బ తగిలితే మగత, వాంతులు, తలనొప్పి, తీవ్రమైన దాహం, శ్వాస వేగం పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. అలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి నీరు లేదా ద్రవపదార్థాలు తాగాలని, అవసరమైతే వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు.

శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా పెరిగితే హీట్ స్ట్రోక్‌గా పరిగణించబడుతుందని, ఇది అత్యవసర పరిస్థితి కావడంతో వెంటనే చికిత్స అవసరమని తెలిపారు. అధిక జ్వరం, అయోమయం, మూర్ఛ, చెమట పట్టకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అటువంటి పరిస్థితుల్లో బాధితుడిని చల్లని ప్రదేశానికి తరలించి, దుస్తులు సడలించి, చల్లని నీటితో శరీరాన్ని తుడవడం, చల్లని గాలి తగిలేలా చూడడం చేయాలని తెలిపారు. బాధితుడు స్పృహలో ఉంటే నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్

# రత్నాపూర్‌లో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో హనుమాన్ దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు హోమాలు, అర్చనలు నిర్వహించగా, గ్రామమంతా భక్తి సందడితో మార్మోగింది. వేడుకల్లో భాగంగా రత్నాపూర్ నుంచి సెంటినరీ కాలనీ, రాంనగర్ మీదుగా తిరిగి రత్నాపూర్ వరకు ద్విచక్ర వాహనాలతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని జై శ్రీరామ్ నినాదాలతో ఊరంతా ఉత్సాహభరితంగా మార్చారు. ఈ ర్యాలీ గ్రామ ప్రజలను ఆకట్టుకుంటూ భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అడ్రియాల గని జంకో కంపెనీ ఆధ్వర్యంలో సుమారు 800 మందికి అన్నదానం ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జంకో కంపెనీ జనరల్ మేనేజర్ వల్లేటి నరసింహారావు, ఎస్ఓ టు జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్టు మేనేజర్ బల్ల శ్రీధర్, మేనేజర్ ఎస్పీ సింగ్, ఇంజనీర్ చైతన్య, ఇతర ప్రతినిధులను సర్పంచ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే కల్వచెర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక



సత్యరెడ్డి, బూరుగు రాజుగౌడ్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు. స్థానిక వార్డ్ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. మొత్తంగా రత్నాపూర్‌లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తి, సేవా స్ఫూర్తి, సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

# కాలువలో పూడికతీత పనులు ప్రారంభం..

**సర్పంచ్ కుంటెల్లి నాగరాజు**

**కోనరావుపేట, ఏప్రిల్.02(ప్రజా జ్యోతి)**

సాగునీరు ఇబ్బందులను అధిగమించేందుకు కొనరావుపేట మండలం సుద్దాల ఊర చెరువు తూము కాలువలో పూడిక తీత పనులు గురువారం రోజున సర్పంచ్ కుంటేలి నాగరాజు, ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా ఊర చెరువు తూము కాలువలో గత 20 ఏళ్లుగా పూడిక తీత పనులు చేపట్టకపోవడంతో కిందనున్న పంట పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని.మురుగు నీరు వెళ్ళడానికి ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో కాలువలో పూడిక తీత పనులను చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ క నాగరాజు,మాట్లాడుతూ కాలువలో పూడిక, చెత్త చెదారంతోపాటు కాలువ గట్టు పైన చాలాచోట్ల చెట్లు ఏపుగా పెరిగాయని అన్నారు. సుమారు కిలోమీటరు మేర ఉన్న సుద్దాల ఊర చెరువు కట్ట పై రవాణాకు, రైతులకు ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ల చెట్లను తొలగించరూ. గ్రామ ప్రజలు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ రామోజీ సాయి, పంచాయతీ కార్యదర్శి రంగు అభిలాష్ ,వార్డు సభ్యులు ప్రణీత, జనవ్వ, విజయ్, జెమునా, రమేష్, మమత, కనకసిద్ధి రాములు, వంశీ, బాబు,నాయకులు కాషావేణి మహేష్, కచ్చకాయల మహేష్,దొబ్బల దేవయ్య,సోమిశెట్టి నాగరాజు, దొబ్బల నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జోడు ఆంజనేయస్వామిని దర్శించుకొన్న రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే.



**వేములవాడరూరల్,ఏప్రిల్2:ప్రజాజ్యోతి.**

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా అగ్రహారంలోని జోడు హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివా రిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ పూజారు లుఎస్పీస్వాగతంపలికిప్రత్యేకపూజలునిర్వహించారు .అనంతరం ఎస్పీ తీర్థప్రసాదాలుఅందజేశారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ సి.ఐ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్,ఏ.ఎస్.ఐ రాజు, ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నా రు.

# కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో 4వ వార్డు సభ



**చొప్పదండి, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మున్సిపల్ నాలుగో వార్డులో గురువారం సభ నిర్వహించారు. కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ అధ్యక్షతన సాయిబాబా గుడి దగ్గర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. వార్డులో సమస్యలపై ప్రజలతో చర్చించారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముద్దం మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు బండారి అఖిల్ గౌడ్, సోమిడి శ్రీనివాస్, మున్సిపల్ వార్డు అధికారి రమాదేవి, ఆర్పి రోడ్డవేణి లక్ష్మి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జంతు శాస్త్ర విభాగంలో సర్టిఫికెట్ కోర్స్.

**గంభీరావుపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కె వి బిక్షమయ్య గారి ఆధ్వర్యంలో, పట్టుపురుగుల పెంపకం పై సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కోర్సు వల్ల నిరుద్యోగ యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సొంత ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ సర్టిఫికెట్ కోర్సును సద్వినియోగం చేసుకొని ఆదాయ మార్గాలను సమకూర్చుకోవచ్చుని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్. ఆంజనేయులు, టి ఏ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రావణ్ కుమార్,డాక్టర్ ఆది విష్ణు, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి. వాణి, బి శ్రీనివాస్, సూచరణ్, కృష్ణ ప్రసాద్,మహేష్, మనోహర్, భార్గవి దీపికా,రమ్య రవీందర్, శంకర్ జగన్నాథం తదితర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## పదవ తరగతి పరీక్ష ప్రశాంతం
## జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

**పదవ తరగతి భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు (99.9%) మంది విద్యార్థులు హాజరు**



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి!**
జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదో తరగతి భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7495) మంది హాజరు కావాల్సి ఉండగా, (7485) మంది హాజరు కాగా,(10) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బహుజన వీరుడు పాపన్న

**అడిషనల్ కలెక్టర్ వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి;**
మొగల్ చక్రవర్థులను ఎదిరించి పోరాడిన గొప్ప బహుజన వీరుడు స హర్బ్దార్ సర్వాయి పాపన్న అని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు అన్నారు. పెద్దపల్లి జిల్లా సమీక్రుత భవనం లో జరిగిన సర్వాయి పాపన్న 316 వ వర్థంతి కార్యక్రమం లో పాల్గొని ప్రశాంగించారు. ముందుగా సర్వయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనకబడి తరగతుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కల్వశ్రీరాంపూర్ మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా గోపా మాజీ అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్, గౌడ సంఘాల నాయకులు పడాల కొమురయ్య గౌడ్, బొబ్బిలి రాజమౌళి గౌడ్, పడాల సతీష్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ లో చలివేంద్రం ప్రారంభం...

**. చెలిమి వెల్ఫేర్ సొసైటీ.....**




**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట**
మండలం లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో చెలిమి వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వేసవికాలం తీవ్రత దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని రాచర్ల బొప్పాపూర్ సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గం ప్రారంభించారు. చెలిమి సొసైటీ వారిని పాలకవర్గం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇల్లెందుల గీతాంజలి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోల నరసయ్య ,దుప్పటి వీరాచారి, జక్కుల యశ్పాల్, ములుగు లక్ష్మణాచారి, తోట సంతోష్ ,రుద్రోజ్ బాలు ,చందనం రాజు ,పట్టా సంపత్ కుమార్, ఉపసర్పంచ్ కొండ వెంకటరెడ్డి ,కార్యదర్శి సంతోషి దుంపటి కృష్ణమూర్తి, రాములు, లేగల శ్రీనివాస్ రెడ్డి, బొప్పాపూర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**-హనుమాన్ స్వాములకు మైనార్టీ సోదరులు**

**పండ్లు మజ్జిగ మంచినీరు పంపిణీ**



**గంభీరావుపేట 02:(ప్రజా జ్యోతి)**
గంభీరావుపేట మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్రలో గురువారం రోజున గంభీరావుపేట హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర పుర వీధుల గుండా ఊరేగించుకుంటూ వెళుతుండగా కొత్త మజీద్ దగ్గర ముస్లిం మైనార్టీ సోదరులు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, అమీర్, తోపాటు పలువురు మైనార్టీ సోదరుల తో కలిసి హనుమాన్ మాలధారణ స్వాములకు పండ్లు, మజ్జిగ, మంచినీరు, అందజేశారు. పలువురుమాట్లాడుతూ, భక్తికి మతం అడ్డు రాదని మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవిస్తూ పండుగలను కలసికట్టుగా, సంతోషంగా జరుపుకోవడం మన సంస్కృతిలో భాగమని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల దాహార్తిని తీరుస్తూ సేవాభావాన్ని చాటుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, అమీర్,

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర
-హనుమాన్ స్వాములకు మైనార్టీ సోదరులు పండ్లు మజ్జిగ మంచినీరు పంపిణీ

## జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రగతి ప్రణాళిక వార్డు సభలు



**జమ్మికుంట,ఏప్రిల్02 ( ప్రజాజ్యోతి ) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో వార్డు సభ లు నిర్వహించారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ... మొదటగా ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించి, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం ఆలపించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం, గృహజ్యోతి, చేయుత పెన్షన్స్, గ్యాస్ సిలెండర్ సబ్సిడి, తడి - పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శుభ్రత మరియు ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించడం, ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ సకాలములో చెల్లించడం, మంచినీటిని వృదా చేయకుండా చూడడం, వన మహోత్సవము పాటు ఇతర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. వార్డులలో మున్సిపల్ కౌన్సిలర్లు అవసరమగు చోట ప్రజలు రోడ్లు, డ్రైనేజ్ వంటి సమస్యలపై వినతి పత్రాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్స్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలా?.. సిరిసేడు గ్రామసభలో ఉద్రిక్తత

**- అర్హులకు ఇళ్లు దక్కలేదని ఆగ్రహం... గ్రామసభలో లబ్ధిదారుల ఆందోళన**

**ఇల్లందకుంట, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ ఉద్రిక్తంగా మారింది. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయకుండా అనర్హులకు కేటాయించారని గ్రామస్థులు ఆరోపించారు.గ్రామసభలో 12వ వార్డు సభ్యుడు రామంచ చింటూ మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా పేదలకు న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో గ్రామంలోని మూడు పోలింగ్ బూత్‌లకు కలిపి 27 ఇళ్లు మంజూరు కాగా, అందులో సగానికి పైగా అనర్హులకు కేటాయించారని విమర్శించారు. ఈ అంశంపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. సమస్యను వెలుగులోకి తీసుకురావడానికి గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు.కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేయగా, లబ్ధిదారుల జాబితాను పునఃసమీక్షించాలని ఆదేశాలు వచ్చినప్పటికీ వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. సంబంధం లేని కొత్త వ్యక్తులకు ఇళ్లు మంజూరు చేశారని మండిపడ్డారు.గ్రామసభకు హాజరైన మరికొందరు లబ్ధిదారులు కూడా తమకు అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నూతన సర్పంచ్ పాలకమండలి జోక్యం చేసుకుని రెండో విడతలో నిజమైన అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు

## మానవత్వం చాటుకున్న యువత



**వీణవంక, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి )**
వీణవంక మండలం నరసంగాపూర్ గ్రామంలో యువత మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. గ్రామానికి చెందిన బుర్ర రామచంద్రం (80) వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా, ఆయన కుటుంబానికి అండగా నిలవడానికి గ్రామ యువత ముందుకు వచ్చింది.గ్రామంలోని యువకులు కలిసి రూ.10,000 ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. కుటుంబానికి ఒక్క కొడుకు,కూతురు మాత్రమే ఉండటంతో, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సహాయం అందించడం గ్రామంలో చర్చనీయాంశమైంది.

ఈ కార్యక్రమంలో వంగ మోహన్, రమేష్, రాచర్ల శంకర్, ఉయ్యాల చిరు, రాకేష్, బాలకృష్ణ, తిరుపతి, అరవింద్ , పాతరవేణి రవీందర్, రాకేష్, శివ, తదితర యువకులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

**మే చివరి నాటికి పెద్దపల్లి మంథని రోడ్డు విస్తరణ పనులు పూర్తి**

**అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి;**

నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పలు చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి భూ సేకరణ చేసిన తర్వాత పట్టాదార్లు ఎక్కడైనా పనులకు ఆటంకం కలిగిస్తే వెంటనే తహసిల్దార్ దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. పీఎం జుగాడ్ క్రింద చేపట్టిన పనులు చాలా ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



జిల్లాలోని పలు విద్యా సంస్థలో చేపట్టిన అభివృద్ధి పనులు, నూతన తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల పురోగతి వివరాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తయి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. మనకు అందుబాటులో ఉన్న సమయంలో పనులు వేగవంతం చేసేందుకు అవసరమైతే షిఫ్ట్ లు పెంచాలని, రాత్రిపూట కూడా లైట్ వెలుతురులో పనులు కొనసాగేలా చూడాలని అన్నారు.

మంథని లో 5 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మే 15, 2026 నాటికి పెద్దపల్లి మంథని మధ్య బీ.టి రోడ్డు పనులు పూర్తి కావాలని, మే నెలాఖరు నాటికి లైనింగ్,మీడియన్ పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.

రావుల చెరువు, అయ్య గారి చెరువు వద్ద బండ్ నిర్మాణం, సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలోని పంట పొలాలకు మరొక తడి నీటి విడుదల అవసరం ఉందని, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే విధంగా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో ఈ.ఈ.పి.ఆర్.శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి రీడింగ్ లో ప్రతిభ

**విజేతలు ఆధ్యంత్, ఆరాధ్యకు ఛాంపియన్ ట్రోఫి,సర్టిఫికెట్ అందించిన కలెక్టర్**

**ధర్మారం,ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి న్యూస్):**

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి రీడింగ్ ఛాంపియన్స్ పోటీల్లో ధర్మారం మండలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రెండు చాంపియన్ షిప్ లలో ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఇంగ్లీష్,తెలుగు విభాగాల్లో జిల్లా స్థాయి నెంబర్ వన్ ఛాంపియన్స్ గా పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఎదుల్ల ఆధ్యంత్, బొమ్మారెడ్డిపల్లి విద్యార్థిని ఆరాధ్య విజయం సాధించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతులమీదుగా ఛాంపియన్ ట్రోఫి,సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధర్మారం మండల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి తెలుగు,ఇంగ్లీష్ లలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిణి గద్వాల శారద,పత్తిపాక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లన్న,బొమ్మారెడ్డిపల్లి ఉపాధ్యాయుడు రఫీ,అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్





పి.ఎం. షేక్,జిల్లా రిసోర్స్ పర్సన్లు,న్యాయ నిర్ణేతలు,వివిధ మండలాలనుండి వచ్చిన మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో చలివేంద్రం ప్రారంభం

**ఇల్లందకుంట ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):**

బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ క్రాంతి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 26-12-2016న జమ్మికుంట జెడ్పి ఉన్నత పాఠశాలలో 1983-84 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు కలిసి 'బాల్య మిత్రుల సేవా సమితి'గా ఏర్పడి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కరోనా సమయంలో 41 రోజుల పాటు అల్పాహారం, మాస్కులు, శానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ప్రతి ఏడాది చలివేంద్రాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో రేపెల్లి సంపత్ కుమార్, గుండా సురేందర్, ముకిరాల సంపత్ రావు, హనుమాన్ల కొమురయ్య, మట్టేపల్లి ప్రకాష్, మట్ట వాసుదేవ రెడ్డి, కళ్యాణం రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు పొన్నచెట్టు సేవపై ఊరేగింపు



**గంభీరావుపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలోహి శ్రీ సితారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రోజు ఉదయం సుదర్శన హోమం లో భక్తులు గొల్లపల్లి నాగరాజు గౌడ్, గడ్డం బాలచందర్, సాహెబ్ గారి దేవదాస్ గౌడ్, పాప గారి రాజు గౌడ్ దంపతులు

పాల్గొన్నారు, స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం నుండి బయలుదేరినస్వామివారిని రాత్రి పొన్నచెట్టు వాహనంపై సీతారామస్వామి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## చొప్పదండి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డ్ సభ



**చొప్పదండి ,ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చొప్పదండి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో గురువారం సభ నిర్వహించారు. వార్డు కౌన్సిలర్, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ అధ్యక్షతన వైశ్య భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, కమిషనర్ టీ. మనోహర్ హాజరయ్యారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. 14వ వార్డులోని సమస్యల గురించి వార్డు ప్రజలతో చర్చించారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, కాంగ్రెస్ నాయకులు బొడిగ సురేష్ , బొడిగె తిరుపతి, మున్సిపల్ వార్డు అధికారి నూనె పవన్, అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి, ఆర్పో మావురపు లావణ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి నివేదిక గ్రామసభ

**.హరిదాస్ నగర్ సిర్రం నాగరాజ్**

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని హరిదాస్ నగర్ గ్రామ ప్రజా పాలన ప్రగతిపై గురువారం రోజు ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహించారు. సమావేశంలో అధికారులు మండల పశువైద్యాధికారి రాహుల్ ప్రజా పాలన నివేదిక సందేశాన్ని వినిపించారు . ఈ సందర్భంగా సభను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ సిరం నాగరాజు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల సహాయం చేస్తుందని ఇద్దరమ్మాయిల గృహప్రవేశం చేస్తున్నారు .పేద వర్గాల వారి అభివృద్ధి వివిధ పథకాలను ప్రవేశపెట్టామని వాటికి అమలుపరుస్తున్నామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్ ,సెక్రటరీ రమేష్ వార్డు మెంబర్లు మమతా, సాత్విక, రాజు ,ఎల్లారెడ్డి ,అశ్విని అనిత, అధికారులు, పరశురాములు ,దేవయ్య, నారాయణ గ్రామస్తులు పాలకవర్గం పాల్గొన్నారు.

## శాతవాహనలో దేశభక్తి చిత్రాల ప్రదర్శన

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి)**




శాతవాహన విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో దేశభక్తి చలన చిత్రాలను చూపించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తిని నింపేందుకు, మానసిక ధైర్యాన్ని పెంచేందుకు లక్ష్యాన్ని సాధించేందుకు ప్రేరణ కలిగించే ఉత్తేజ కరమైన సామాజిక అంశాలపై పట్టు కలిగించి ధైర్యాన్ని పెంచే వివిధ రకాల చలన చిత్రాలను ప్రతి శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6:30 వరకు ప్రదర్శిస్తామని దీనివలన విద్యార్థులకు ఆలోచన శక్తితో పాటు, దేశభక్తితో పాటు తమ లక్ష్యాలను చేర్చుకొని చేరుకునేందుకు ప్రేరణను, సహాయాన్ని కలిగిస్తాయని తెలియజేస్తూ విద్యార్థులకు చదువులతో పాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని దీనివలన శారీరక, మానసిక దృఢ సంకల్పం పెరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, వివిధ కళాశాలల విభాగాధిపతులు, అధ్యాపకులు, కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్ సైన్స్,ఆర్ట్స్, కామర్స్,న్యాయ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని బలగం సినిమాను వీక్షించారు.

## జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ 34 కోట్ల 70 లక్షలు..

**జమ్మికుంట, ఏప్రిల్02 ( ప్రజాజ్యోతి ):**




జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన 34 కోట్ల 70 లక్షల బడ్జెట్ ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో 2026- 27 ఆర్థిక సంవత్సరం క్యాపిటల్ గ్రాంట్ 24 కోట్ల 69 లక్షలు , 2026-27 ఆర్థిక సంవత్సరం జనరల్ ఫండ్ ఆదాయము 9 కోట్ల 64 లక్షలు, మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల జీతాలు ఆదాయ, వ్యయాలు వంటి పలు అంశాలను పొందుపరచగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్ లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీల అమలుకు వినతి

**జమ్మికుంట, ఏప్రిల్02 ( ప్రజాజ్యోతి ):**



తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ను తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించినట్లు ఉద్యమ కారుల జిల్లా ఫోరం అధ్యక్షుడు ఏక్కటి సంజీవరెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తో చర్చించి త్వరలోనే కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ విజయశాంతి ఉద్యమకారులకు అండగా నిలిచి శాసనమండలిలో ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గళమెత్తి మాట్లాడినందుకు ఉద్యమకారుల ప్రత్యేక ధన్యవాదాలు ఆమెను కలిసి తెలిపారు.. భవిష్యత్తులో కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమకారులకు అండగా ఉంటానని విజయశాంతి హామీ ఇచ్చారు.

## అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**వేములవాడ,ఏప్రిల్, 2:ప్రజాజ్యోతి**



వేములవాడ రూరల్ మండలం అగ్రహారం లోని శ్రీ జోడాంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించు కున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకుజిల్లాకలెక్టర్ విచ్చే యగా ఆలయ ఇంచార్జి ఈ ఓ వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

**- సర్పంచ్ చిందం మహేష్**

**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**

గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ స్పష్టం చేశారు. మండలంలోని పన్నూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన "ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజలతో నేరుగా సమస్యలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ చిందం మహేష్, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా పన్నూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం అని స్పష్టం చేశారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్, ఎంపీడీఓ శైలజా రాణి, సైబర్ క్రైమ్ ఎస్ఐ రాంబాబు పాల్గొని రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, కల్యాణలక్ష్మి వంటి పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన కుటుంబ జీవన భీమా, విద్యార్థులకు అల్పాహారం--మధ్యాహ్న భోజనం, దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీపై సమాచారాన్ని వివరించారు. లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించిన సర్పంచ్ మహేష్, గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను



అమలు చేయడంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావేటి మల్లీశ్వరి, కార్యదర్శి హేమలత, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కనక దుర్గమ్మ ఆలయానికి దారి హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు

**రాయికల్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో ఉన్న గన్నే గుట్ట పైన ఉన్న కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయం దారి కొరకు సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దారి హద్దులు ఏర్పాటు చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వార్డు సభ్యులు అనుమల్ల రమ,బూస గంగా మల్లయ్య, తొగిటి నవీన్,భూపెల్లి పరమేశ్వరు గ్రామ నాయకులు అనుమల్ల సత్యనారాయణ,మాదిరి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు మండల అధికారులు మైతాపూర్ గ్రామానికి వచ్చి గత రెండు రోజులుగా భూములు కొలిచే పరికరాలు, డిజిటల్ కెమెరాల ద్వారా ప్రభుత్వ నక్ష లో యున్నందున దాని ఆధారంగా ఆలయానికి దారి కొరకు హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ భూమి కొలత ల శాఖ అధికారి కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ ఇట్టి భూమి సరిహద్దుల కొరకు ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు దరఖాస్తు వచ్చినందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే ము వచ్చి డిజిటల్ మెటీరియల్ తో మేజర్ మెంట్ ప్రకారం కొలతలు చేసి సక్రమంగా హద్దులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాసు,గ్రామ పరిపాలన అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ గ్రామ పరిపాలన



అధికారి నిమ్మల తిరుపతి,వార్డు సభ్యులు అనుమల్ల రమ, బూస గంగా మల్లయ్య,తొగిటి నవీన్,భూపల్లి పరమేష్, ఆలయకమిటి చైర్మన్ రాజనాల మధు,మాజీ సర్పంచ్ గన్నే రాజారెడ్డి గ్రామస్తులు కొల్ల కృష్ణారెడ్డి, అనుమల్ల సత్యనారాయణ, పాలడుగు లింగారెడ్డి, శివనీతి కిష్టయ్య,అరవింద్, శ్రీనివాస్ భూమి పట్టా దారులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

**ఎండపల్లి ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించారు , గుల్లకోట గ్రామంలో సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్, చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ పడిదం లావణ్య ,ఉండెడ గ్రామంలో సర్పంచ్ ఆవుల మమత , మారేడుపల్లి గ్రామంలో సర్పంచ్ బాలసాని శారదా,పడకల్ గ్రామంలో సర్పంచ్ బెద్దల ప్రవీణ్ ల అధ్యక్షతన,పంచాయతీ కార్య దర్శులు గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యుల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను విన్నారు.గ్రామసభలో పలువురు గ్రామస్తులు తాగునీరు, రహదారులు, డ్రైనేజ్, పింఛన్లు,ఇందిరమ్మ ఇండ్లు,ఇతర సంబంధించిన పలు సమస్యలను సర్పంచ్ ల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన పలు గ్రామాల సర్పంచ్ లు ప్రతి సమస్యను నమోదు చేసుకొని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు,యువత, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గుండు ఆంజనేయ స్వామి విజయోత్సవ వేడుకలు

**గొల్లపెల్లి ఏప్రిల్ 02 ప్రజాజ్యోతి**



గొల్లపెల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో శ్రీ గుండు ఆంజనేయ స్వామి వారి విజయోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు గుండు ఆంజనేయ స్వామి వారి విజయోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయ ఆవరణలో రూ. 10 లక్షలతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు కళ్యాణ మండపన్ని హనుమాన్ విజయోత్సవ వేడుకలకు ముందు నిర్మించి ఇచ్చినందుకు రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసరపు భవాని అరవింద్ గౌడ్ గంగాదేవి పల్లె సర్పంచ్ కోలకాని జలంధర్ ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ దీక్ష పరులు భక్తులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు ు మాజీ సర్పంచ్ లు రాఘవపట్నం గంగదేవిపల్లి గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ భార్య ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 02,ప్రజాజ్యోతి:**



కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం గ్రామ సర్పంచ్ తప్పట్ల రాజు భార్య సౌజన్య కడుపునొప్పి బాధతో మనస్తాపానికి గురై ఇంట్లో గురువారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది,కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉరి వేసుకున్న సౌజన్యను కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.భార్య మృతితో రాజు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.సౌజన్య మరణంపై ఎలాంటి అనుమానం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి,శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.